క్లుప్తంగా

చాముండేశ్వరీదేవికి విశేష పూజలు


పూజలు చేస్తున్న దేవాంగ సంఘీయులు

నెల్లూరు(వీఆర్సీసెంటర్) : నగరంలోని దేవాంగ సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో ఆషాఢ అమావాస్యను పురస్కరించుకుని చాముండేశ్వరీదేవి అమ్మవారి జయంతి వేడుకలను ఆదివారం నిర్వహించారు. దేవాంగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తొలుత అమ్మవారికి విశేష పూజలు జరిపారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఉభయకర్తలుగా విజయసారధి, లక్ష్మి దంపతులు వ్యవహరించారు. కార్యక్రమంలో దేవాంగ సంఘం నాయకులు వెంకటసురేష్, శంకరయ్య, మాదవయ్య, శ్రీనివాసులు, ఠాగూర్, రాజేంద్ర ప్రసాద్, జయప్రకాష్, హరి రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

గుండె వ్యాధులపై అవగాహన


మాట్లాడుతున్న డాక్టర్ దర్గా సాహెబ్‌పీర్

నెల్లూరు(అర్బన్) : స్థానిక వేదాయపాళెంలోని డాక్టర్ దయాకర్ ఆస్పత్రిలో గుండె వ్యాధులపై అవగాహన సదస్సు ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా కార్డియాలజిస్ట్ డాక్టర్ దర్గా సాహెబ్ పీర్ మాట్లాడుతూ తగినంత శారీరక శ్రమ లేకపోవడం, కాలుష్యం, ఒత్తిడి, కల్తీ ఆహారం వల్ల వయస్సుతో సంబంధం లేకుండా గుండెపోటు వస్తోందని తెలిపారు. వ్యక్తిత్వ నిపుణుడు డాక్టర్ దయాకర్ మనస్సును ప్రశాంతంగా ఉంచేందుకు అవసరమైన సలహాలు చెప్పారు.

భగవద్గీతను పాఠ్యాంశాలుగా బోధించాలి


మంత్రి ఆనంకు వినతిపత్రం అందజేస్తున్న నజీర్‌బాషా

నెల్లూరు(బృందావనం) : పవిత్ర భగవద్గీతను పాఠ్యాంశాలుగా బోధించాలని గీతావైభవ్ ట్రస్ట్ చైర్మన్ నజీర్‌బాషా గురూజీ రాష్ట్ర దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని విన్నవించుకున్నారు. ఈ మేరకు నెల్లూరులో ఆనంను కలిసి ఆదివారం వినతి పత్రం అందజేశారు. సమాజానికి, దేశానికి భగవద్గీత ఎంతో మేలు చేస్తుందన్నారు. ట్రస్ట్ సభ్యులు జాలాది నాగేశ్వరరావు, సీహెచ్.శశిధర్, నరసాపురం ప్రసాద్ ఉన్నారు.

త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారం


ప్రచారంలో పాల్గొన్న సభ్యులు

నెల్లూరు సిటీ : రూరల్ మండలంలోని ఆకుతోట, వడ్డిపాళెం, గుండ్లపాళెం, సామంతుల వారి తోపు, కలివెలపాళెం గ్రామాల్లో త్రైత సిద్ధాంత భగవద్గీతపై ఆదివారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక-నెల్లూరు కమిటీ సభ్యులు డి.సూరమౌళి, శేఖర్, రమాదేవి, కృష్ణ, లీలావతి, హారిక, నాగార్జున, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఆండాళ్ తాయార్ ఉత్సవాలు



నెల్లూరు(బృందావనం) : రంగనాయకులపేటలోని శ్రీదేవి, భూదేవి సమేత తల్పగిరి రంగనాథస్వామి దేవస్థానంలో ఆండాళ్ తాయార్ ఉత్సవాలు ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం తిరుమంజనం, సాయంత్రం ప్రాకారోత్సవం, మాలమార్పు, రాత్రి ఊంజల్ సేవ వేడుకగా జరిగింది. భక్తులు స్వామి, అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఉభయకర్తలుగా కాంతమ్మ వ్యవహరించారు. కార్యక్రమాలను దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ మంచికంటి శ్రీనివాసులు, కార్యనిర్వహణాధికారి అర్వభూమి వెంకట శ్రీనివాసులురెడ్డి పర్యవేక్షించారు.

సెప్టెంబర్ 11న గణేశ్ నిమజ్జనోత్సవం

- సింగిల్ విండో ద్వారా ఉత్సవాలకు అనుమతులు
- విక్రమసింహపురి గణేశ్ ఉత్సవ సమితి సభ్యులు వెల్లడి


మాట్లాడుతున్న సమితి అధ్యక్షుడు పిట్టి సత్యనాగేశ్వరరావు

నెల్లూరు(బృందావనం) : వినాయక చవితి వేడుకలను పురస్కరించుకుని సెప్టెంబర్ 11వ తేదీన నగరంలో సామూహిక గణేశ్ నిమజ్జనోత్సవం నిర్వహిస్తున్నట్లు విక్రమ సింహపురి గణేశ్ ఉత్సవ సమితి తెలిపింది. నగరంలోని ట్రంకు రోడ్డులో ఉన్న టీవీఎస్ కల్యాణ సదన్‌లో విక్రమసింహపురి గణేశ్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశాన్ని సమితి అధ్యక్షుడు పిట్టి సత్యనాగేశ్వరరావు అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా నగరంలో సెప్టెంబర్ 7వ తేదీ నుంచి 11వ తేదీ వరకు గణేశ్ ఉత్సవాల సందర్భంగా తాత్కాలికంగా ప్రతిష్ఠించే గణనాథుల విగ్రహాల సామూహిక నిమజ్జనోత్సవానికి సంబంధించి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. గతేడాది నిర్వహించిన విధంగా విక్రమసింహపురి గణేశ్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో తమ కార్యాలయం నుంచి సింగిల్ విండో అనుమతులను మున్సిపల్, పోలీసు, విద్యుత్ తదితర శాఖల అధికారుల నుంచి అందజేస్తామన్నారు. నెల్లూరు నగరంలో ప్రతిష్ఠించిన తాత్కాలిక విగ్రహాల నిమజ్జన ఘాట్ల మరమ్మతులు, గణేశ్‌ఘాట్, నెల్లూరు చెరువులో గుర్రపు డెక్క తొలగింపు కార్యక్రమాన్ని వేగవంతం చేసి నగరానికి వినాయక చవితి శోభను తెచ్చేందుకు కృషి చేస్తామన్నారు. అందులో భాగంగా జిల్లా మంత్రులు పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డితో పాటు ప్రజాప్రతినిధులందరినీ కలిసి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని నిర్ణయించినట్లు తెలియజేశారు. సమావేశంలో ఉత్సవ సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు వేలూరు మహేష్, ప్రధాన కార్యదర్శి పి.సురేంద్ర రెడ్డి, సభ్యులు కొండపల్లి శ్రీకాంత్, మహేష్, ఎరబోలు రాజేష్, మండ్ల ఈశ్వరయ్య, కేవీ సుబ్రహ్మణ్యం, బీఎస్ రంగరాజన్, పేటేటి భాస్కర్, చెవుల యుగంధర్, కె.ప్రసాద్, కె.జగన్‌మోహన్‌రావు, హర్షవర్ధన్, కె.మురళీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీ ఆదాల పరామర్శ


మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్‌ను పరామర్శిస్తున్న ఆదాల ప్రభాకర్‌రెడ్డి


పిన్నమ్మ ఆరోగ్యంపై ఆరాతీస్తున్న ఆదాల

నెల్లూరు సిటీ : రూరల్ నియోజకవర్గంలోని ఒకటో డివిజన్‌కు చెందిన మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ ఒట్టూరు సుధాకర్ యాదవ్‌ను వైఎస్సార్‌సీపీ రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. నగరంలోని కొత్త కాలువ సెంటర్‌లో ఉన్న ఆయన నివాసంలో కలిసి ఆరోగ్య పరిస్థితిపై ఆరాతీశారు. కార్యక్రమంలో విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, వైఎస్సార్‌సీపీ నేతలు స్వర్ణ వెంకయ్య, పేర్నాటి కోటేశ్వర్‌రెడ్డి, బట్టేపాటి నరేందర్‌రెడ్డి, సీహెచ్ హరిబాబు యాదవ్, పాశం శ్రీనివాస్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ తాటిపర్తి వెంకటేశ్వర్లు, పాశం తిరుపతి, కల్లూరు లక్ష్మీరెడ్డి, తాళ్లూరు ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

పిన్నమ్మకు ఆత్మీయ పలకరింపు

రూరల్ ఇన్‌చార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి తన పిన్నమ్మ జక్కా కామేశ్వరమ్మను ఆదివారం జేజేపేటలోని ఆమె నివాసంలో కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

ప్రజాప్రతినిధుల ఆత్మీయ సమావేశం


సమావేశంలో పాల్గొన్న జెడ్పీటీసీ సభ్యులు


ఆత్మీయ సమావేశంలో కార్పొరేటర్లు

నెల్లూరు(దర్గామిట్ట) : ఉమ్మడి నెల్లూరు జిల్లా జెడ్పీటీసీ సభ్యుల ఆత్మీయ సమావేశం నగరంలోని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ నివాసంలో ఆదివారం జరిగింది. సమావేశంలో మాజీ ఎస్‌డీసీసీబీ చైర్మన్ ఆనం విజయ్‌కుమార్‌రెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

- నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట) : స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకుని నెల్లూరు నగర పరిధిలోని కార్పొరేటర్లు బాలాజీనగర్‌లోని వికాస్ ప్రజాహిత సేవా సమితి కార్యాలయంలో ఆదివారం ఆత్మీయ సమావేశం నిర్వహించినట్లు కార్పొరేటర్ కర్తం ప్రతాప్‌రెడ్డి తెలిపారు. భవిష్యత్తులో కలిసికట్టుగా ముందుకు సాగాలని నిర్ణయించినట్లు ఆయన వివరించారు.

ఎస్సీ, ఎస్టీలకు ఉద్యోగాలు కల్పించాలి


మాట్లాడుతున్న ఎస్ఎస్‌డీ జిల్లా అధ్యక్షుడు కిరణ్‌కుమార్

నెల్లూరు(బారకాసు) : రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సమతా సైనిక్ దళ్(ఎస్ఎస్‌డీ) జిల్లా అధ్యక్షుడు బండి కిరణ్‌కుమార్ డిమాండ్ చేశారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆర్గనైజేషన్ జిల్లా సభ్యులతో కలిసి ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించి, మాట్లాడారు. విజయవాడలో ఎస్ఎస్‌డీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశామన్నారు. ప్రధానంగా పేదరికంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు రెండు నుంచి ఐదు ఎకరాల భూమి ఇచ్చే పథకాన్ని తిరిగి ప్రారంభించాలని డిమాండ్ చేశారు. నూతనంగా ఏర్పాటైన ఎస్ఎస్‌డీ జిల్లా కార్యవర్గం రానున్న రోజుల్లో నియోజకవర్గ, మండల, గ్రామస్థాయిలో కమిటీలను ఏర్పాటు చేస్తుందన్నారు. సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు రాజసుందర్‌కుమార్, ప్రేమ్‌కుమార్, సింహాద్రి, ఉదయభాస్కర్, ప్రవీణ్‌కుమార్, బాలకృష్ణ, శంకర్, ఠాగూర్, మధు తదితరులు పాల్గొన్నారు.

ఇస్కాన్ సేవలు భేష్

- ఎంపీ వేమిరెడ్డి


చిన్నారులతో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

నెల్లూరు(బృందావనం) : ఇస్కాన్ సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలు, వివిధ రకాల పోటీలు భేష్ అని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. నగరంలోని ఇస్కాన్ టెంపుల్‌లో నిర్వహించిన ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్, డ్రాయింగ్, శ్లోక పఠనం పోటీలను ఆయన ఆదివారం ప్రారంభించారు. తొలుత వేమిరెడ్డికి ఇస్కాన్ సిటీ అధ్యక్షుడు డాక్టర్ సుఖదేవ్‌స్వామి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ఆగస్టు 26న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు ఇస్కాన్ టెంపుల్ సిద్ధమవుతోందని, నిర్వాహకులు కూడా ఏర్పాట్లు చేస్తున్నారని చెప్పారు. అందులో భాగంగా ఇలాంటి పోటీలను ప్రారంభించినట్లు వివరించారు. శ్రీకృష్ణ, రాధా, సత్యభామ, గోపికల వేషధారణలో ఉన్న చిన్నారులతో ఆయన సరదాగా గడిపారు.

అద్దాల మందిరంలో నేత్ర శిబిరం


కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు, సిబ్బంది

నెల్లూరు(బృందావనం) : బాలాజీనగర్ పరిధిలోని పద్మావతినగర్‌లో ఉన్న సాయిదర్బార్ అద్దాల మందిరంలో డాక్టర్ పీఎల్ రావు మోడరన్ ఐ హాస్పిటల్, రీసెర్చ్ సెంటర్ వైద్యబృందం ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత నేత్ర శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మందిర మేనేజింగ్ ట్రస్టీ మధుసాయి మాట్లాడుతూ గురుపూర్ణిమ మహోత్సవాలను పురస్కరించుకుని సామాజిక సేవలో భాగంగా మెగా ఉచిత నేత్ర చికిత్స శిబిరం నిర్వహించామన్నారు. దాదాపు 500 మందికి వైద్యులు భారతి, చిన్మయి, వినీల ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారన్నారు. పరీక్షలు నిర్వహించిన వారిలో 90 మందికి ఉచితంగా శస్త్రచికిత్స చేయనున్నారని వెల్లడించారు. కార్యక్రమాన్ని సాయిదర్బార్ యువ సేవాదళ్ సభ్యుడు పాబోలు రామసుబ్బయ్య, మేనేజర్ కుమారస్వామి తదితరులు పర్యవేక్షించారు.

శేషజీవితం హాయిగా సాగాలి


జయశ్రీని సన్మానిస్తున్న హంస నాయకులు

నెల్లూరు(అర్బన్) : వైద్యారోగ్య శాఖలో 40 ఏళ్ల పాటు విశేష సేవలందించిన ఏటూరి జయశ్రీ పదవీ విరమణ తరువాత శేషజీవితం హాయిగా సాగాలని ఆంధ్రప్రదేశ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్, మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్(హంస) జిల్లా అధ్యక్షుడు చేజర్ల సుధాకర్‌రావు అన్నారు. విడవలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్‌గా పని చేస్తూ పదవీ విరమణ చేసిన జయశ్రీని నెల్లూరు నగరంలోని హంస కార్యాలయంలో ఆదివారం సన్మానించారు. ఈ సందర్భంగా సుధాకర్‌రావు మాట్లాడారు. ఆమెకు రావాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే వచ్చేలా డాక్టర్లు చూడాలన్నారు. కార్యక్రమంలో హంస గౌరవ మహిళా అధ్యక్షురాలు ఇందిర, విశ్రాంత డాక్టర్ మున్వర్‌సుల్తానా, జాయింట్ సెక్రటరీ ఉమామహేశ్వర్, నాయకులు రవిచంద్ర, రవీంద్ర, సుధాకర్, లక్ష్మణ్, శైలజ, వారజ, సుశీల, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కేరళ బాధితులకు విరాళాల సేకరణ



నెల్లూరు(వీఆర్సీసెంటర్) : సీపీఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కేరళ రాష్ట్రం వయనాడ్ వరద బాధితుల కోసం సీపీఎం నగర కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం విరాళాల సేకరణ చేపట్టారు. నగరంలోని 53, 54 డివిజన్ల పరిధిలోని వెంకటేశ్వరపురం ప్రాంతంలో సీపీఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు ఆధ్వర్యంలో స్థానిక నాయకులు విరాళాల సేకరించారు. కార్యక్రమంలో పార్టీ నేతలు మూలం ప్రసాద్, భయ్యన్న, వెంకటరత్నం, వేణు, శ్రీనివాసులు, సుధా, మధు తదితరులు పాల్గొన్నారు.

11న ప్రతిభా పురస్కారాల ప్రదానం

పొదలకూరు : ప్రతిభ చూపిన గౌడ్ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రదానం ఈనెల 11వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు నెల్లూరు టౌన్‌హాల్లో జరుగుతుందని జిల్లా గౌడ్ కల్లుగీత పారిశ్రామిక సంఘం యువజన విభాగం అధ్యక్షుడు తాళ్ల రాజా ఆదివారం తెలిపారు. గౌడ్ సేవాసమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో వీరికి అభినందన సభ జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన 184 మంది విద్యార్థులకు పురస్కారాలను అందజేస్తామన్నారు. అధిక సంఖ్యలో కల్లుగీత పారిశ్రామికవేత్తలు పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

మర్యాదపూర్వకంగా..

నెల్లూరు(దర్గామిట్ట) : నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఆయన నివాసంలో ఏపీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడు మన్నేపల్లి పెంచలరావు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో ఏపీఎన్‌జీఓ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారుపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు నందిమండలం ఆంజనేయవర్మ, ఆర్గనైజింగ్ కార్యదర్శి గాదిగాజు రామకృష్ణ, సంయుక్త కార్యదర్శి కడెం రాజేంద్రప్రసాద్, నెల్లూరు నగర అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, కోశాధికారి సురేష్, ఉపాధ్యక్షుడు ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై ఫిర్యాదుల స్వీకరణ నేడు

నెల్లూరు(బారకాసు) : తాగునీటి సరఫరా, వీధి దీపాలు, పారిశుద్ధ్యం తదితర సమస్యలపై నగరపాలక సంస్థ కార్యాలయ ప్రాంగణంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ సమావేశ మందిరంలో సోమవారం అర్జీలు(ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక) స్వీకరిస్తామని కమిషనర్ సూర్యతేజ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం వరకు కార్యక్రమం జరుగుతుందన్నారు. ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక, ప్రజారోగ్య విభాగాధిపతులు, డిప్యూటీ కమిషనర్ వంటి వివిధ శాఖల అధికారులు పాల్గొంటారని తెలియజేశారు.

ఘనంగా సంగీత సంబరం

- సాయివేద వాగ్దేవికి కళాంజలి అవార్డు


సాయివేద వాగ్దేవిని సత్కరిస్తున్న అతిథులు

నెల్లూరు(బృందావనం) : నగరంలోని పుర మందిరంలో కళాంజలి సంగీత సంబరం ఆదివారం ఘనంగా నిర్వహించారు. కళాంజలి సాంస్కృతిక సంస్థ-నెల్లూరు అధ్యక్షుడు కళాంజలి అనంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జూనియర్, సీనియర్ విభాగాల్లో అన్నమయ్య కీర్తనలు, సంస్కృతి, సంప్రదాయాలను చాటుతూ పాడిన సినీగీతాలు అలరించాయి. ఈ సందర్భంగా జీ లిటిల్ చాంప్స్ విజేత సాయివేద వాగ్దేవికి కళాంజలి అవార్డును ప్రదానం చేశారు. అలాగే గాయకులు జ్ఞానశ్రీ, అనూష, గాయత్రి, అజిత్‌రామ్, శ్రీకృతిచే 'స్వరఝురి' వీనులవిందుగా సాగింది. లాయర్ వారపత్రిక సంపాదకుడు తుంగా శివప్రభాత్‌రెడ్డి, విశ్వసాయి ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ డాక్టర్ ఎన్.సత్యనారాయణ, టౌన్‌హాల్ ట్రస్ట్ బోర్డు సభ్యుడు వాకాటి విజయకుమార్‌రెడ్డి, ప్రపంచ తెలుగు సమాఖ్య నెల్లూరు ప్రాంతీయ అధ్యక్షుడు నలుబోలు బలరామయ్యనాయుడు, కళాంజలి గౌరవాధ్యక్షుడు వీరిశెట్టి హజరత్‌బాబు, డాక్టర్ సర్వేపల్లి అజయ్‌కుమార్ తదితరులు హాజరై అవార్డులను అందజేశారు.

శ్వాసకోశ వ్యాధుల నివారణకు కృషి

- ముగిసిన పల్మనాలజిస్టుల రాష్ట్రస్థాయి కాన్ఫరెన్స్


ప్రశంసాపత్రం అందజేస్తున్న అసోసియేషన్ నాయకులు

నెల్లూరు(అర్బన్): సీఓపీడీ, టీబీ, ఊపిరితిత్తుల్లో క్రయో బయాప్సీ, వైరల్ న్యుమోనియా తదితర శ్వాసకోశ వ్యాధుల నివారణకు వైద్యులు కృషి చేయాలని పల్మనాలజిస్టుల అసోసియేషన్ కాన్ఫరెన్స్ ఆర్గనైజింగ్ చైర్‌పర్సన్ డాక్టర్ గౌరీనాథ్ తెలిపారు. నెల్లూరు అనిల్‌గార్డెన్స్‌లో రెండు రోజులుగా జరుగుతున్న పల్మనాలజిస్టుల రాష్ట్రస్థాయి కాన్ఫరెన్స్ ఆదివారంతో ముగిసింది. ఈ సందర్భంగా గౌరీనాథ్ మాట్లాడుతూ పేదలకు నాణ్యమైన వైద్యాన్ని, తక్కువ ఖర్చుకే అందించేందుకు కృషి చేద్దామన్నారు. గుంటూరు ఎన్ఆర్ఐ మెడికల్ కళాశాల పల్మనాలజీ విభాగాధిపతి డాక్టర్ రామకృష్ణ బ్రాంకైల్ ఆస్తమాకు వచ్చిన కొత్తరకాల మందులు, ట్రీట్‌మెంట్ గురించి వివరించారు. తిరుపతి స్విమ్స్ మెడికల్ కళాశాల డీన్ డాక్టర్ అల్లాడి మోహన్ మాట్లాడుతూ టీబీకి సంబంధించిన సీబీనాట్ పరీక్షలు, ఎలపీఏ పరీక్షలు గురించి తెలిపారు. అనంతరం కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న పలువురు డాక్టర్లకు ప్రశంసాపత్రాలు అందజేశారు.

బీటీఏ సేవలు అద్వితీయం


బీటీఏ కుటుంబ భరోసా పథకాన్ని ఆవిష్కరిస్తున్న డీఈఓ రామారావు

నెల్లూరు(దర్గామిట్ట) : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి బీటీఏ చేస్తున్న కృషి అద్వితీయమని డీఈఓ రామారావు అన్నారు. స్థానిక జెడ్పీ సమావేశ మందిరంలో బీటీఏ 24వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. బీటీఏ జిల్లా అధ్యక్షుడు మణిసుబ్బ అధ్యక్షతన జరిగిన వేడుకల్లో తొలుత అంబేడ్కర్, సావిత్రిభాయి, పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ విద్యా వ్యవస్థ బలోపేతానికి, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు, ఉపాధ్యాయుల సంక్షేమానికి బీటీఏ కృషి చేస్తున్నట్లు కొనియాడారు. అనంతరం ఉపాధ్యాయుల సంక్షేమం కోసం బహుజన టీచర్స్ అసోసియేషన్ తీసుకొచ్చిన బీటీఏ కుటుంబ భరోసా పథకాన్ని ఆవిష్కరించి సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కావలి ఎంఈఓ గోవిందయ్య, బీటీఏ వ్యవస్థాపకుడు నూకలపాటి రమణయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టేటి రమేష్, అసోసియేట్ ప్రెసిడెంట్ వేణుగోపాల్, రాష్ట్ర కోశాధికారి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్లు, దుప్పట్ల పంపిణీ



నెల్లూరు(బృందావనం) : రంగనాయకులపేటలోని ఆర్యవైశ్య బులియన్ మర్చంట్స్, పాన్ బ్రోకర్స్ కల్యాణ మండపంలో నిరుపేద వృద్ధులు, దివ్యాంగులకు పింఛన్లు, దుప్పట్లను ఆదివారం పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడారు. ఆర్యవైశ్య సంఘీయులు సేవా కార్యక్రమాల్లో ముందుంటారని ప్రశంసించారు. అసోసియేషన్ అధ్యక్షుడు కొనగళ్ల శోభన్‌బాబు మాట్లాడుతూ 18 ఏళ్ల నుంచి వృద్ధులకు పింఛన్లు అందిస్తున్నట్లు తెలిపారు. తమ నూతన కమిటీ ఏర్పాటైన సందర్భంగా 70 మందికి రూ.3 వేల చొప్పున పింఛన్ అందజేయడంతో పాటు దుప్పట్ల పంపిణీ చేశామన్నారు. అలాగే బోదకాలు వ్యాధితో బాధపడుతున్న శ్రీనివాసులుకు కమిటీ సభ్యులు ప్రత్యేకంగా రూ.3 వేలు అందజేశారన్నారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆరవేటి ఫణీంద్ర, ప్రాజెక్ట్ చైర్మన్ ఐతా సుబ్బరాయుడు, సహాయ కార్యదర్శి చెందోలు సతీష్‌కుమార్, సభ్యులు దరిశి శరత్, టి.గోపికృష్ణ, ఏల్చూరి శ్రీనివాసులు, ఎం.నరసింహారావు, ఎం.వెంకటేశ్వరరావు, హజరత్ బాబు, బాలాజీ, కె.రవి పాల్గొన్నారు.

ఏసీ స్టేడియంలో స్నేహితుల దినోత్సవం




మాట్లాడుతున్న బాసం శేషగిరిరావు

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట) : నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో వివేకానంద వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు డీవీ సుబ్బరాజు, కార్యదర్శి స్వర్ణ రమేష్‌బాబు మాట్లాడారు. కుల, మత, ప్రాంత బేధాలు లేని స్వచ్ఛమైన బంధం స్నేహమన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ కోశాధికారి కె.జయదేవ్, వ్యవస్థాపకుడు మేకల నరేంద్ర్‌రెడ్డి, వాకర్స్ మాజీ గవర్నర్ రాఘవేంద్ర శెట్టి, సభ్యులు అమరేందర్‌రెడ్డి, పొన్నం రవిచంద్ర, కేఎంకే రెడ్డి, డాక్టర్ సత్యనాథ్, డాక్టర్ అంకిరెడ్డి, సుబ్బరామిరెడ్డి, గఫార్, శ్రీమన్నారాయణ, మురళీకృష్ణారెడ్డి, గోపీనాథ్ పాల్గొన్నారు.

- ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం వాకర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు బాసం శేషగిరిరావు ఆధ్వర్యంలో కిలారి తిరుపతినాయుడు కల్యాణ మండపంలో స్నేహితుల దినోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ గవర్నర్ కిలారి తిరుపతినాయుడు, అసోసియేషన్ అధ్యక్షుడు డీపీ రామారావు, సభ్యులు డీవీ సుబ్బరాజు, ఎస్.భక్తవత్సలరెడ్డి, బి.రామ్మోహన్‌రెడ్డి, డాక్టర్ అంకిరెడ్డి, ఎస్.రాఘవేంద్రశెట్టి, వై.రాఘవరెడ్డి, కె.రఘురామ్ ముదిరాజ్, నలబోలు బలరామయ్యనాయుడు, నిర్మల నరసింహారెడ్డి హాజరై, మాట్లాడారు. అనంతరం బాసం శేషగిరిరావు దంపతులను సన్మానించారు.